MAKAM GANGADHAR NETHA
President (GHMC)
Telangana Building Planners Association
E-mail ID : sriswamiplanners@gmail.com



SRI SWAMI ASSOCIATES
ARCHITECTS • ENGINEERS • SURVEYORS
We Undertake Building Plans, Lay-Out Plans & Permissons, LRS, BRS, Tax Assesments

వాస్తుకి బిల్డింగ్ ప్లానింగ్, నక్ష చేయబడును
డిజిటల్ లాండ్స్ సర్వే, లే-అవుట్లు,
నక్ష ప్లానింగ్ చేయబడును,
Auto DCR Online Up Loading, Pre DCR Cad Drawing
భవన నిర్మాణం దరఖాస్తు కొరకు సంప్రదించండి.

GHMC, HMDA, DTCP, TS-bpass - Layout`s, Building Permissions

H.No. 11-5-565, Bhagya Laxmi Towers,
Opp: GHMC Circle Office,
Saroornagar, Hyderabad - 500035
Mob : 9393929595

క్రైమ్ THE మిర్రర్®
Voice of Anti Corruption
తెలంగాణ జిల్లాలు
సోమవారం 05 -05-2025 | పబ్లిషింగ్ సెంటర్ : హైదరాబాద్

# సరస్వతీ పుష్కరాల్లో..సర్కారు విఫలం....!!

- ✦ పుష్కరాలను నిర్వీర్యం చేసిన దుద్దిళ్ల దంపతులు
- ✦ విధులు నిర్వహించే సిబ్బందికి వసతులు కరువు
- ✦ మృతుడు ట్రాక్టర్ డ్రైవర్‌కు రూ.50లక్షల ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలే
- ✦ ఆలయ ప్రతిష్ట పెంచాలనే ఆలోచన చేయని దుద్దిళ్ల దంపతులు
- ✦ పుష్కర స్నానమాచరించిన మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్



**క్రైమ్ మిర్రర్, మహాదేవ్ పూర్ ప్రతినిధి :** అత్యంత ప్రతిష్టాతక్మకంగా దక్షిణ కాశీగా పేరుగాంచిన కాళేశ్వర క్షేత్రంలో నిర్వహించాల్సిన సరస్వతీ పుష్కరాల నిర్వహణలో సర్కారు పూర్తిగా విఫలం అయిందని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ అన్నారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా మంథని నియోజకవర్గంలోని మహదేవ్‌పూర్ మండలం కాళేశ్వరంలో జరుగుతున్న సరస్వతీ పుష్కరాల సందర్భంగా గురువారం గోదావరినదిలో మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ – శైలజ దంపతులు పుష్కరస్నానం ఆచరించి కాళేశ్వర ముక్తేశ్వర స్వామి వారిని దర్శించుకున్నారు. అంతకు ముందు పుష్కరాల విధి నిర్వహణలో ఉన్న సిబ్బంది సౌకర్యాలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సరస్వతీ పుష్కరాల నిర్వహణపై ప్రతిపక్షాలు రాద్ధాంతం

మిగతా 2లో



## ఘనంగా హనుమాన్ జయంతి వేడుకలు..

**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** విశ్వనగరం లో ప్రఖ్యాతి గాంచిన సికింద్రాబాద్ తాడ్ బండ్ వీరాంజనేయ స్వామి దేవస్థానం లో హనుమాన్ జయంతి వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయం విఘ్నేశ్వర పూజతో వేడుకలకు అంకురార్పణ చేశారు. ఆలయ అధికారులు పూజారులు దీపారాధన చేసి పూజలు ప్రారంభించారు. ఆలయ పూజారులు సత్యం , శంకర్ , జై కృష్ణ రమణ ల ఆధ్వర్యంలో రుద్ర సూక్తమ, ఫల పంచామృతాలు, 14రకాల ద్రవ్యాలతో స్వామివారికి విశేష అభిషేకాలు చేశారు. ఈ సందర్భంగా స్వామివారిని ప్రత్యేకంగా అలంకరించి సహస్రనాగవల్లి సహిత సహస్రనామార్చన 1085 తమలపాకులతో నిర్వహించారు. మహా హారతి అంతరం స్వామి వారి దర్శనానికి భక్తులను అనుమతించారు , జై శ్రీ రామ్ జై జై శ్రీ రామ్ నామస్మరణలతో ఆలయప్రాంగణం మారుమ్రోగిపోయింది , హనుమాన్ మల ధారణలో వున్నా భక్తులకు ప్రత్యేక ఏర్పాట్లను చేశారు అనంతరం తీర్థ ప్రసాద వితరణ చేశారు . హనుమాన్ జయంతి పురస్కరించుకు ని బోయినపల్లి లో తోకట్ట హనుమాన్ ఆలయం , పుల్లారెడ్డి బంగాళా వద్ద వున్నా ఆ%ూ%జనేయ స్వామి ఆలయం , సీతారామ్ పురం లోని శివ పంచాయతన ఆంజనేయ స్వామి ఆలయం , బోయినపల్లి చెక్ పోస్ట్ వద్ద వున్నా యోగాంజనేయ స్వామి ఆలయం , ఫ్రెండ్స్ కాలనీ లో ని హనుమాన్ దేవాలయం తోపాటు వివిధ ఆయాలయలో వేడుకలు ఘనంగా జరిగాయి .

## పేదోడి సొంతింటి కల కాంగ్రెస్ ప్రభుత్వంతోనే సాధ్యం...!

**చించల్ పేటలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి భూమి పూజ చేసిన ఎమ్మెల్యే...!**

**ఇందిరమ్మ ఇల్లు అర్హులైన ప్రతి ఒక్కరికి అందిస్తాం...! చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య...**





## రానున్న వర్షాకాలం నేపథ్యం లో దోమల నియంత్రణకు చెర్యలు

**కంటోన్మెంట్/ (క్రైమ్ మిర్రర్):** రానున్న వర్షాకాలం నేపథ్యం లో దోమల నియంత్రణకు చెర్యలు చేపడుతున్నట్లు కార్పొరేటర్ డాక్టర్ సామల హేమ తెలిపారు . జి హెచ్ ఎం సి కమిషనర్ అర్.వి కర్ణన్ ఆదేశాల మేరకు ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకోని దోమల నియాత్రణకు గురువారం జిహెచ్ఎంసి ఫోగింగ్ సిబ్బందిని డివిజన్ లలో ఏర్పాటు చేస్తున్నది ఈ సందర్భంగా స్థానిక కార్పొరేటర్ డాక్టర్ సామల హేమ సిబ్బంది కలవగా ఏరియా కు సంబం ధించిన పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ప్రజలు దోమల బారిన పడకుండా ఎప్పటి ్పుడు ఫోగింగ్ చేస్తున్నామని తెలిపారు, ప్రజలు కూడా చెత్త కుప్పలు పెడితే,పరిసర ప్రాంతాల్లో పరిశుభ్రంగా ఉండక పోగ దోమల నిలయంగా మారుతుంది అని అన్నారు రానున్నది వర్షాకాలం సందర్భంగా దోమల బారిన పడకుండా జాగ్రత్తలు తీసుకో వాలని ఆమె సూచించారు ఈ కార్యక్రమంలో కార్య్ర కమంలో జిహెచ్ఎంసి సూపర్వైజర్ యూనస్ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు ప్రారంభం

**కేశంపేట (క్రైమ్ మిర్రర్):** కేశంపేట మండలంలోని చౌలపల్లి, మంగళ గూడ, కొత్తపేటలలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను ప్రారంభించినట్లు ఇంచార్జ్ ఎంపీడీవో కిష్టయ్య తెలిపారు. ఆయా గ్రామాల్లో 56 మంది లబ్ధిదారుల ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు ప్రారంభించడం పట్ల లబ్ధిదారులు సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు, లబ్ధిదారులు పాల్గొన్నారు

## జన హితం కోసం జిఎంఆర్

**పటాన్ చెరు(క్రైమ్ మిర్రర్):** పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి మరోమారు తన దాతృత్వాన్ని చాటుకున్నారు. పటాన్ చెరు మండలం రుద్రారం గ్రామపంచాయతీ పరిధిలో సిఎస్ఆర్ నిధులతో నిర్మిస్తున్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల భవనం భూమి అంశంలో నష్టపోతున్న అసైన్ మెంట్ భూమి లబ్ధిదారులకు ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి అండగా నిలిచారు. గ్రామంలో ఆధునిక వసతులతో పాఠశాల నిర్మాణం పూర్తయితే నిరుపేద విద్యార్థులకు కార్పొరేట్ విద్యను అందించడం ద్వారా వారి భవిష్యత్తుకు బలమైన పునాది లభిస్తుందని భావించి సంబంధిత భూమి లబ్ధిదారులతో ఇటీవల చర్చించి... పాఠశాల నిర్మాణానికి భూమి అందించేలా వారిని ఒప్పించారు. ఈ మేరకు గురువారం గ్రామ పరిధిలోని రుద్రారం గణేష్ గడ్డ దేవాలయం ఆవరణలో గ్రామపుర ప్రముఖుల సమక్షంలో భూమి లబ్ధిదారులు జొన్నాడ మహేష్, జహంగీర్ కు 5 లక్షల రూపాయల చొప్పున..10 లక్షల రూపాయల సొంత నిధులు అందజేశారు. పాఠశాల నిర్మాణానికి భూమి అందించడం పట్ల వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపి అభినందించారు.

## కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాటకు కట్టుబడి ఉందనడానికి ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణమే అందుకు నిదర్శనం

**రాజేంద్రనగర్,(క్రైమ్ మిర్రర్):** కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాటకు కట్టుబడి ఉందనడానికి ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణమే అందుకు నిదర్శనంఅని శంషాబాద్ 6వ వార్డు మాజీ కౌన్సిలర్ ఆయిల్ కుమార్ అన్నారు.ఠరంగారెడ్డి జిల్లా శంషాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని 6వ వార్డు మాజీ కౌన్సిలర్ ఆయిల్ కుమార్ నూతనంగా నిర్మించి తలపెట్టిన ఇందిరమ్మ ఇళ్లకు మొగ్గుపోసి, అనంతరం ఓల్డ్ గొల్లపల్లి నుంచి మక్తల్ వరకు నూతనంగా ఏర్పాటు చేయనున్న సిసి రోడ్డు పనులను ఆయన కొబ్బరికాయ కొట్టి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాటకు కట్టుబడి ఉందనడానికి ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణమే అందుకు నిదర్శనం అని ఆయన అన్నారు. అధికారుల చేతుల మీదుగా ఎంపిక చేయబడ్డ లబ్ధిదారులకు మక్త ప్రాంతంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి శ్రీకారం చుట్టం జరిగిందని ఆయన గుర్తు చేశారు. సాధ్యమైనంత త్వరలో ఇందిరమ్మ ఇండ్లను నిర్మించి లబ్ధిదారులకు అందజేస్తామని ఆయన స్పష్టం చేశారు. మక్త ఓల్డ్ గొల్లపల్లి వాసులకు సరైన రోడ్డు సౌకర్యం లేని నేపథ్యంలో ఆ రెండు ప్రాంతాల మీదుగా నూతనంగా సిసి రోడ్డును



నిర్మించేందుకు పండ్లను ప్రారంభించడం జరిగిందని ఆ పండ్లను వెంటనే పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తానని ఆయన హామీ ఇచ్చారు. ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీలు నిలబెట్టుకొని వారి నమ్మకాన్ని వమ్ము చేయకుండా చూసే బాధ్యత మాపై ఉందని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు రవి, యాది, చంద్ర స్వామి తదితరులు పాల్గొన్నారు.

## ఇవి రోడ్లా చెరువులా?

**ముని పల్లి ,(క్రైమ్ మిర్రర్):** ఈ రోడ్లను చూస్తే ఇవి రోడ్లు కావు చెరువులు అనేలా ఉన్నాయి ముని పల్లి మండలములోని రోడ్లన్నీ.మండలము లోని ఏ ప్రాంత రోడ్డు ను చూసి నా చెరువులను తలపించేలా కనిపిస్తున్నాయి. గత సంవత్సరం నుంచి రోడ్ల సమస్యలపైన వరుస కథనాలను ప్రచురిస్తున్నా ప్రభుత్వాలకు చీమ కుట్టినట్లు కూడా అనిపించటము లేదేమో కాబోలు. ప్రజలు యేమైపోయిన మాకేమి పర్వా లేదు అధికారము ఇచ్చారు చాలు అన్నట్లు వుంది ప్రభుత్వాల వరుస. తాటి పల్లి నుండి మక్త క్యాసారము , బే లూరు వరకు,సుమారు 12.కి. మీ. ముని పల్లి నుండి బుస్సా రెడ్డి పల్లి సింగూరు ప్రాజెక్టు వరకు సుమారు 13 కి. మీ.వరకు.ముని పల్లి నుండి ఖమ్మం పల్లి,చిన్న చెల్మెడ,బో ద పల్లి,పిల్లోడి గ్రామము వరకు.చిన్న చెల్మెడ నుండి అంతారము వరకు, అల్లా పూర్ నుండి తక్కడపల్లి వరకు ,రోడ్లు పూర్తిగా ధ్వంసమయ్యాయి.గత బీ ఆర్ ఎస్ ప్రభుత్వ హయాములో ప్రధానంగా రోడ్ల సమస్య కారణంగా ప్రజల నుండి ఆశించినంతగా స్పందన రాకపోవడంతో ప్రజలు మార్పు కోరుకున్నారు.కాంగ్రెస్



ప్రభుత్వం గెలిచాక కూడ పరిస్థితి లో ఏలాంటి మార్పు లేదు అని మండల ప్రజలు ఆందోళన చెందుతున్నారు.మంత్రి , ఎమ్మెల్యే,దామోదర రాజనర్సింహా గారు జర స్పందించి రోడ్ల సమస్యా తీర్చాలని , రాబోయేదివర్షా కాలం కాబట్టి సమస్యా తీవ్రత ఎక్కువగా ఉంటుందని ప్రమాదాలు జరుగుతున్నాయి అని మండల ప్రజలు ప్రభుత్వాన్ని కోరుతున్నారు

# సరస్వతీ పుష్కరాల్లో..సర్కారు విఫలం....!!

చేస్తున్నాయని అంటున్నారని, కానీ సామాన్యులతో పాటు సాధువులు సైతం మాట్లాడుతున్న తీరును చూస్తే అర్థం అవుతుందన్నారు. పుష్కరాల నిర్వహణలో వసతులు కరువయ్యాయని, కాళేశ్వర క్షేత్రానికి చెడ్డ పేరు వస్తుందని తాము ముందే చెప్పామని ఆయన గుర్తు చేశారు. పుష్కరాల సందర్భంగా విధి నిర్వహణలో ఉండే సిబ్బందికి కనీస వసతులు కల్పించకపోవడం విడ్డూరంగా ఉందన్నారు. విధుల్లో ఉన్న 70 మంది పంచాయతీ కార్యదర్శులకు ఒక్క పాఠశాల కేటాయించారని, అందులో కేవలం ఒక్కటే బాత్ రూం ఉందని ఆయన అన్నారు. భక్తుల కోసం షామియానాలు ఏర్పాటు చేయగా అవి గాలివానకు కొట్టుకుపోతే రైతు వేదికలో ఏర్పాటు చేశారని, అక్కడ సైతం కనీస సౌకర్యాలు లేవన్నారు. అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించాల్సిన సరస్వతీ పుష్కరాలను మంథని ఎమ్మెల్యే, ఆయన సతీమణి దేవాదాయ ప్రిన్సిపల్ సెక్రటరీలు నిర్వీర్యం చేశారని ఆయన ఆరోపించారు. పుష్కరాల సందర్భంగా సాక్ష్యాత్తు పార్లమెంట్ సభ్యుడినే అవమానపర్చారని, ఆనాడు ఈనాడు ఎంపీ విషయంలో ఎండోమెంట్ ప్రిన్సిపల్ సెక్రటరీ బాధ్యత వహించాలని ఆయన డిమాండ్ చేశారు. అయితే విధి నిర్వహణలో భాగంగా గంగారం గ్రామపంచాయతీ ట్రాక్టర్ డ్రైవర్ మంథని శ్రీనివాస్ వడదెబ్బతో మృతి చెందాడని, అలాగే విధుల్లో ఉన్న ఓ కానిస్టేబుల్ సైతం అనారోగ్యానికి గురయ్యాడని ఆయన గుర్తు చేశారు. విధి నిర్వహణలో పంచాయతీ కార్మికుడి మృతిపై ప్రభుత్వం ఇప్పటి వరకు స్పందించలేదని, కనీసం ఒక్క రూపాయి ప్రకటించకపోవడం విడ్డూరంగా ఉందన్నారు. నియోజకవర్గ ఎమ్మెల్యే సైతం పంచాయతీ కార్మికుడి మృతిపై ఎలాంటి ప్రకటన చేయకపోవడం బాధాకరమన్నారు. ఎస్సీ బీసీల చావులంటే మంథని ఎమ్మెల్యేకు ఇంత చులకనా అని ఆయన అన్నారు. విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన మంతెన శ్రీనివాస్ కుటుంబానికి రూ. 50లక్షల ఎక్స్‌గ్రేషియా ప్రకటించాలని ఆయన డిమాండ్ చేశారు. అంతేకాకుండా సరస్వతీ పుష్కరాల సందర్భంగా స్థానికులకు అవకాశం కల్పించకపోవడం విడ్డూరమని, వారిని అడ్డుకోవడం ఏంటన్నారు.దక్షిణ కాశీగా పేరుగాంచిన కాళేశ్వర క్షేత్ర ప్రతిష్టను ఎండోమెంట్ ప్రిన్సిపల్ సెక్రటరీగా తగ్గించారని ఆయన విమర్శించారు. ఆనాడు బీఆర్ఎస్ ప్రభుత్వంలో గోదావరి పుష్కరాలను అత్యంత వైభవంగా నిర్వహించామని, ఏ ఒక్క భక్తుడికి ఇబ్బంది లేకుండా చూశామని ఆయన గుర్తు చేశారు. సరస్వతీ పుష్కరాల్లో సామాన్యులకు కనీస సౌకర్యాలు కల్పించలేదని, సిబ్బందికి వసతులు లేవని, ఎంపీపై కులవివక్ష చూపి అవమానపర్చారని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు.

# హిందూ ఐక్యత శక్తి యాత్రలో శ్రీరాములు అందెల





**రోహింగ్యా అక్రమ నివాసాలు దేశానికి ప్రమాదకరం.!**

**హిందువులంతా సంఘటితంగా ముందుకు రావాలి..!**

**మహేశ్వరం జోన్, మే 22 క్రైమ్ మిర్రర్ :** మహేశ్వరం నియోజకవర్గంలోని బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని మామిడిపల్లి గ్రామంలో బుధవారం నిర్వహించిన హిందూ ఐక్యత శక్తి యాత్రలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, నియోజకవర్గ ఇన్చార్జ్ అందెల శ్రీరాములు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ యాత్రను శ్రీ పంచముఖి హనుమాన్ వ్యాయామశాల కమిటీ ఆధ్వర్యంలో హనుమాన్ జయంతిని పురస్కరించుకొని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆంజనేయ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన శ్రీరాములు అనంతరం మహా హారతి ఇచ్చి కాషాయ కాషాయ జెండా ఊపి యాత్రను ప్రారంభించారు. హనుమంతుని ఆదర్శంగా తీసుకోవాలి భక్తి, ధైర్యం, నిజాయితీ, జ్ఞానం, సేవ వంటి గుణాలు హనుమంతుడిలో ప్రతిబింబిస్తున్నాయని ఆయన పేర్కొన్నారు. ఆయన లాంటి వీరుడు హిందూ సమాజానికి ఆదర్శం. నేడు మన ధర్మం, సంస్కృతి, దేవాలయాలు దాడులకు గురవుతున్న నేపథ్యంలో ప్రతి హిందువూ ఐక్యంగా నిలబడాల్సిన అవసరం ఉందని చెప్పారు. రోహింగ్యాలపై కఠిన వాక్యాలు చేస్తూ... అక్రమంగా నివాసం ఉండే రోహింగ్యాలు భారతదేశ భద్రతకు గణనీయమైన ప్రమాదంగా మారుతున్నాయని ఆయన అన్నారు. ఇవాళ్టి పరిస్థితుల్లో రోహింగ్యాల వల్ల హిందువులపై ముప్పు పొంచి ఉంది. శాంతియుతంగా జీవించే హిందూ కుటుంబాలకు భద్రతా విషయంలో తలెత్తే ప్రమాదాలను నిరోధించేందుకు, వీరిని దేశం నుంచి తరిమికొట్టేందుకు ప్రతి ఒక్క హిందువు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు ఈ యాత్రలో విశ్వ హిందూ పరిషత్, భజరంగ్ దళ్, వివిధ క్షేత్రాల నాయకులు, హిందూ సంఘాలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. యాత్రకు మార్గమధ్యలో హనుమాన్ భజనలు, నినాదాలతో హిందూ ఐక్యతను ప్రదర్శించారు.

# ఉపాధ్యాయులు నిరంతరం నేర్చుకోవాలి: ఈ. గురువారావు



**చౌటుప్పల్, క్రైమ్ మిర్రర్:** ఉపాధ్యాయులు నిరంతరం కొత్త విషయాలను నేర్చుకుంటూ విద్యార్థులకు బోధించి ఉత్తమ విద్యార్థులుగా తీర్చిదిద్దాలని చౌటుప్పల్ మండల విద్యాధికారి ఈ గురువారావు అన్నారు. ఉపాధ్యాయుల బోధన సామర్థ్యాలను పెంపొందించడానికి చౌటుప్పల్ లక్కారం గ్రామ పరిధిలోని ఆదర్శ పాఠశాలలో రెండు రోజులుగా జరుగుతున్న ఉపాధ్యాయ శిక్షణ తరగతులను గురువారం చౌటుప్పల్ మండల విద్యాధికారి ఈ గురువారావు పరిశీలించి మాట్లాడారు. విద్యార్థికి చదవడం,రాయడం, చతుర్విధ ప్రక్రియలు చేయడంతో పాటు పరిసరాలపై అవగాహన కల్పించాలని ఉపాధ్యాయులకు సూచించారు. ఉపాధ్యాయ వృత్తిని మెరుగుపరుచుకోవడానికి, బోధన నైపుణ్యాలను పెంచుకోవడానికి ఈ శిక్షణ కార్యక్రమం ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. ఉపాధ్యాయుల విద్యా బోధనను పటిష్టం చేయడం కోసమే ఈ శిక్షణ తరగతులను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రతి ఉపాధ్యాయుడు ప్రభుత్వ పాఠశాలలపై నమ్మకం కలిగేలా, మారుతున్న కాలానికి అనుగుణంగా బోధనలో నూతన పద్ధతులను మెరుగుపరుచుకొని తరగతి గదిలో విద్యార్థికి బోధించాలన్నారు.

**-విద్యా బోధనాభివృద్ధికి ఎంతగానో ఉపయోగపడుతుంది: పి. వెంకట్ రెడ్డి, నేలపట్ల ప్రధానోపాధ్యాయులు**



చౌటుప్పల్ ఆదర్శ పాఠశాలలో రెండు రోజులుగా జరుగుతున్న ఉపాధ్యాయ శిక్షణతో విద్యా ప్రమాణాలను మెరుగుపరచుకోవడానికి ఉపాధ్యాయులకు ఎంతో ఉపయోగకరంగా ఉంది. విద్యా బోధన అభివృద్ధికి, విద్యా బోధనను పటిష్టం చేయడానికి ఈ శిక్షణ కార్యక్రమం కీలకంగా ఉపయోగపడుతుంది. ఈ శిక్షణలో ఉపాధ్యాయులందరూ చర్చలో పాల్గొని తమకున్న సందేహాలను నివృత్తి చేసుకుంటున్నారు. ఈ శిక్షణలో రిసోర్స్ పర్సన్ లు చెప్పే విషయాలు, మెలుకువలు విద్యార్థులకు బోధించడానికి దోహదపడుతున్నాయి. విద్యార్థి భవిష్యత్తుకు ప్రాథమిక విద్య కీలకం కాబట్టి శిక్షణ ద్వారా నేర్చుకున్న అంశాలను తరగతి గదిలో అమలు చేయడానికి ఉపాధ్యాయులకు వృత్యంతర శిక్షణ ఎంతగానో దోహదపడుతుంది.

**-బోధనా నైపుణ్యాలపై పట్టు సాధించేందుకు: ఆర్ కవిత ఉపాధ్యాయురాలు**

ఉపాధ్యాయులు మరింతగా బోధన నైపుణ్యాలను పెంచుకునేందుకు, పట్టు సాధించేందుకు ఈ వృత్యంతర శిక్షణ తరగతులు ఎంతగానో ఉపయోగపడుతున్నాయి. విద్యార్థులు పాఠ్యాంశాలపై అవగాహన,సబ్జెక్టుపై పట్టు సాధించే విధంగా, విద్యార్థులకు బోధించడానికి కొత్త బోధన పద్ధతులను అవలంబించేలా శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ప్రభుత్వ పాఠశాలలపై తల్లిదండ్రులకు నమ్మకం కలిగించేలా ప్రతి ఉపాధ్యాయుడు ఉత్తమ బోధకుడిగా ఎదిగేందుకు వృత్యంతర శిక్షణ తరగతుల కార్యక్రమం ఎంతగానో ఉపయోగపడుతుంది.



# విదేశీ మహిళలకు పాదాభిషేకం, బంగారు బహుమతులు

**తెలంగాణ మహిళలపై అరెస్టులు..!**

**క్రైమ్ మిర్రర్, హైదరాబాద్ :** సరూర్ నగర్ డివిజన్ కార్పొరేటర్ ఆకుల శ్రీవాణి అంజన్ కుమార్‌ను ఉదయం ఆమె నివాసం వద్ద నుంచే పోలీసులు అరెస్ట్ చేయడం రాజకీయంగా సంచలనం రేపుతోంది. తన సొంత డివిజన్‌లో జరుగుతున్న ఓ ప్రభుత్వ కార్యక్రమానికి ఆహ్వానం లేకుండా దూరం పెట్టిన తర్వాత, ప్రశ్నించేందుకు వెళ్లేందుకు సిద్ధమైన దశలో పోలీసులు ఆమెను ముందస్తు అరెస్ట్ చేశారు. ఈ చర్యపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తూ శ్రీవాణి మాట్లాడుతూ, "ప్రభుత్వాన్ని ప్రశ్నించడం నేరమా? ప్రజల గొంతును అణచాలనే ప్రభుత్వ ధోరణి ప్రజాస్వామ్యానికి గొప్ప అవమానం" అని పేర్కొన్నారు. విదేశీ మహిళలకు పాదాభిషేకం, బంగారు బహుమతులు – తెలంగాణ మహిళలపై అరెస్టులు..! ఆమె ఆగ్రహంతో మాట్లాడుతూ, "ఒకవైపు విదేశీ మహిళల పాదాలు మన తెలంగాణ బిడ్డల చేత కడిగిస్తే%ౌ% మరోవైపు ఇక్కడి ఆడబిడ్డలు ప్రభుత్వ హామీల గురించి ప్రశ్నిస్తే, తెల్లవారుజామునే అరెస్టు చేస్తున్నారంటే, ఇది ప్రశ్నలకే భయపడే పాలన" అని ఆరోపించారు. శ్రీవాణి అంజన్ కుమార్ తాను ప్రజల ఆశీర్వాదంతో ఎన్నికయ్యానని, ప్రజా సంక్షేమానికి అంకితమై పనిచేస్తున్న తనను నిరుద్యేశంగా టార్గెట్ చేయడం దారుణమని వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ ప్రభుత్వం పై ఆమె ప్రశ్నలు స్పందించారు. "ఇదేనా ప్రజల పాలన? ఇదేనా ప్రజాస్వామ్యం?" అంటూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ఆమె ప్రశ్నించారు. పదవుల్లో ఉండటం వల్ల ఎవరి చేతుల్లోనైనా అధికారాలున్నాయి. కానీ ప్రజల మనసుల్లో స్థానం సంపాదించేందుకు నిజమైన సేవే మార్గంమే కానీ మా గొంతులను అణచాలంటే మీరు ఎన్ని అరెస్టులైనా చేయండి. ప్రజల కోసం మా పోరాటం ఆగదు," అని హెచ్చరించారు.

# బూటకపు ఎన్కౌంటర్ లు ఆపాలి

**మిరియాల వెంకటేశ్వర్లు**



**మునుగోడు క్రైమ్ మిర్రర్ :** మావోయిస్టులను బూటకపు ఎన్కౌంటర్ ల పేరుతో కాల్చి చంపడం చట్ట వ్యతిరేకం అని మునుగోడు మాజీ సర్పంచ్ మిరియాల వెంకటేశ్వర్లు అన్నారు. ప్రభుత్వాని ప్రశ్నించకుండా ,బూటకపు ఎన్కౌంటర్ ల పేరుతో నిజాయితీగల మావోలను కాల్చి చంపడం ఘోరమైన పద్దతి అన్నారు..కేంద్ర ప్రభుత్వ అరాచకాలను ఎండగట్టడానికి ప్రజలు సిద్ధం అవుతున్నారని,మావోలపై ప్రజలకు సానుభూతి పెరిగిందని,వెంటనే కేంద్రప్రభుత్వం మావోయిస్టులతో చర్చలు జరిపి ఎన్కౌంటర్ ఆపాలని కేంద్రప్రభుత్వాని కోరారు.



## యువజన సంఘాల ఆధ్వర్యంలో హనుమాన్ జయంతి వేడుకలు

**సంస్థాన్ నారాయణపుర్,మే 22(క్రైమ్ మిర్రర్):** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపుర్ మండల కేంద్రంలో శ్రీ శంకరానంద స్వామి ఆశీస్సులతో యువజన సంఘాల ఆధ్వర్యంలో హనుమాన్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగింది. స్వామివారికి అభిషేకం నిర్వహించి అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో యువజన సంఘాల నాయకులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

## మత్స్యాద్రిలో ఘనంగా హనుమాన్ జయంతి



**క్రైమ్ మిర్రర్, వలిగొండ:** వలిగొండ మండలంలోని వెంకటాపురం గ్రామం పరిధిలోగల శ్రీ మత్స్యగిరి లక్ష్మీ నరసింహ స్వామి దేవస్థానంలో హనుమాన్ జయంతినీ ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీ ఆంజనేయ స్వామివారికి 108 కళాశాలతో అభిషేకం, నాగవల్లి దళార్చన (ఆకుపూజ), అష్టోత్తరం, సింధూరార్చన, పల్లకిసేవ, అనంతరం భక్తులకు అన్నప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం చైర్మన్ కొమ్మారెడ్డి నరేష్ కుమార్ రెడ్డి, కార్యనిర్వహణాధికారి సల్వాది మోహన్ బాబు, ధర్మకర్తలు కోడితాల కరుణాకర్, అర్రూర్ వెంకటేశం, రేఖల ప్రభాకర్, బండి రవికుమార్, ఈతాప రాములు, కందుల శ్రీను మరియు దేవస్థానం గుట్టపైన శ్రీ ఆంజనేయస్వామి విగ్రహ దాత అంబటి వినయ్ కుమార్ గౌడ్- వందన, మేకల బండ వద్ద ఆంజనేయ స్వామి విగ్రహ దాత గుత్తా జితేందర్ రెడ్డి కుమారుడు గుత్తా భరత్ రెడ్డి %-% హర్షిత, అర్చకులు, సిబ్బంది మరియు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

### ప్రజల సౌకర్యార్థం చలివేంద్రం ఏర్పాటు...

**పెద్దపల్లి జిల్లాక్రైమ్ మిర్రర్.న్యూస్:** కమాన్ పూర్ ఏప్రిల్ 15. ప్రజల సౌకర్యార్థం చలివేంద్రం ఏర్పాటు చేసినట్లు తహసిల్దార్ ఎం. వాసంతి అన్నారు. కమాన్ పూర్ మం డల తహసిల్దార్ కార్యాలయంలో మంగళవారం చలివేంద్రాన్ని తహసిల్దార్ ఎం వాసంతి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కార్యాలయానికి వచ్చి వెళ్లే ప్రజల కొరకు చలివేంద్రాన్ని ప్రారంభించడం జరిగిందని పేర్కొన్నారు. వేసవిలో తీవ్ర ఎండలు ఉండడంతో దూర ప్రాంతాల నుండి వచ్చే వారికి కార్యాలయంలోనే చలివేంద్రం ఏర్పాటు చేయడం జరిగిందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్ ఐ స్రవంతి ,సీనియర్ అసిస్టెంట్ సతీష్, సిబ్బంది శ్రీనివాస్ ,ప్రదీప్, గౌ స్ కుల రజిత, తదితరులు పాల్గొన్నారు.

# కూలీల వేతన బకాయిలు విడుదల చేయాలని



- పట్టణ పేదలకు ఉపాధి హామీ పని పెట్టాలని
- ఉపాధి హామీ చట్ట రక్షణ కోసం ఈనెల 30న కలెక్టరేట్ ముందు నిర్వహిస్తున్న ధర్నాను జయప్రదం చేయండి
- తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కొండమడుగు నర్సింహ్మా పిలుపు

**బీబీనగర్,మే 22 క్రైమ్ మిర్రర్:** ఈనెల 30న గ్రామీణ ఉపాధి హామీ కూలీల వేతన బకాయిలను విడుదల చేయాలని, పట్టణ పేదలకు ఉపాధి హామీ పని పెట్టాలని, ఉపాధి హామీ చట్టం రక్షణ కోసం కలెక్టరేట్ ముందు నిర్వహిస్తున్న ధర్నాలో ఉపాధి హామీ కార్మికులు, పేదలు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం ( ఏఐఏడబ్ల్యాయు ) జిల్లా ప్రధాన కార్యదర్శి కొండమడుగు నర్సింహ పిలుపునిచ్చారు. గురువారం బీబీనగర్ మండల పరిధిలోని బీబీనగర్ గ్రామంలో ఉపాధి హామీ పని ప్రదేశంలో కార్మికులతో కలిసి ధర్నాను జయప్రదం చేయాలని కరపత్రమును ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా నర్సింహ మాట్లాడుతూ కేంద్రంలో మూడోసారి అధికారంలోకి వచ్చిన నరేంద్ర మోడీ బిజెపి ప్రభుత్వం దేశవ్యాప్తంగా పేదలు, వ్యవసాయ కార్మిక సంఘాలు ఐక్యంగా పోరాటం చేయడం వలన వామపక్షాల ఒత్తిడి మేరకు యూపీఏ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతి కుటుంబానికి వంద రోజుల పని గ్యారెంటీ చేస్తూ తీసుకొచ్చిన గ్రామీణ ఉపాధి చట్టాన్ని ఎత్తివేయాలని కుట్ర చేస్తున్నదని అన్నారు. మరోపక్క పట్టణాలు, మున్సిపాలిటీలు, కార్పొరేషన్లు, నగర పంచాయతీల ఏర్పాటు పేరుతో గ్రామాలను విలీనం చేసి ఉపాధి హామీ పనిని బందు చేసి లక్షలాది మంది వ్యవసాయ కూలీలకు పని లేకుండా చేశారని ఆవేదన వెలిబుచ్చారు. ప్రతి సంవత్సరం కూలీల సంఖ్య పెరుగుతుంటే బడ్జెట్లో నిధులు మాత్రం తగ్గిస్తున్నారని ఈ సంవత్సరం 2.50 లక్షల కోట్ల రూపాయలు కేటాయించాలని అడిగితే రూ 86 లక్షల కోట్లు మాత్రమే కేటాయించారని అన్నారు. కొత్త కొత్త జీవోలు తెచ్చి ఉపాధి హామీని అందులో పని చేస్తున్న కూలీలను ఇబ్బందుల పాలు చేస్తున్నారని అన్నారు. ఇప్పటికైనా పెండింగ్ లో ఉన్న వేతనాలు విడుదల చేయాలని, కొత్త జాబ్ కార్డులు ఇవ్వాలని, పని ప్రదేశంలో త్రాగునీరు , నీడకు టెంట్ , మెడికల్ కిట్టు వంటి సౌకర్యాలు కల్పించాలని, భార్యాభర్తలకు గడ్డపార, తట్ట , పార , కొడవలి, గొడ్డలి వంటి పనిముట్లు ఇవ్వాలని, సమ్మర్ అలవెన్స్ ఇవ్వాలని, నాలుగు కిలోమీటర్ల దాటితే లోకల్ ఆటో చార్జీలు చట్ట ప్రకారం ఇవ్వాలని, ఆధార్ కార్డు ఆన్లైన్ పేమెంట్ చెల్లింపులు, కొలతలు ఆధారంగా వేతనాలు ఇచ్చే పద్ధతి రద్దు చేయాలని, ఫీల్డ్ అసిస్టెంట్లకు పెండింగ్ వేతనాలు ఇవ్వాలని, ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని, వాచర్లు, మెట్లను ప్రత్యేకంగా గుర్తించాలని, ప్రమాదాలు జరిగితే ఉచిత వైద్యం అందించాలని, మరణిస్తే 10 లక్షల ఎక్స్ గ్రేషియా చెల్లించాలని, కార్మికులు పని అడిగినప్పుడు పని ఇవ్వకుంటే చట్టం ప్రకారం నిరుద్యోగ భృతి చెల్లించాలని, సంవత్సరానికి 200 రోజుల పని దినాలు కల్పించి, రోజు కూలి 600 రూపాయలు ఇవ్వాలని డిమాండ్స్ తో నిర్వహిస్తున్న ధర్నాలు ఉపాధి హామీ కార్మికులు, పేదలు ఎత్తున పాల్గొనాలని నర్సింహ కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ సభ్యులు గాడి శ్రీనివాస్, ఫీల్డ్ అసిస్టెంట్ కుమ్మరి సునీత, ఉపాధి హామీ కార్మికులు దేవరుప్పల సత్యలక్ష్మి, బింగి లావణ్య, గుండగళ్ల లావణ్య, ఉడత నరసింహ, పేరబోయిన బాల్ నరసింహ, కుశంగల పుష్పమ్మ, సుక్క పద్మ, రాంపల్లి భాగ్య, గుండగల్ల దీపిక, కుక్కదూవ్ పద్మ, గంగాదేవి పద్మ, కశంగల రేణుక, కుశంగల కల, పొట్ట యాదగిరి, మంగ బాలయ్య, పొట్ట మైసమ్మ, పక్క లక్ష్మమ్మ, కమలమ్మ, అలివేలు, బాలమని తదితరులు పాల్గొన్నారు

### ఉపాధ్యాయులకు సామర్థ్యపు పెంపుపై శిక్షణ తరగతులు

**క్రైమ్ మిర్రర్, వలిగొండ:** రాష్ట్ర వ్యాప్తంగా ఉపాధ్యాయులకు కెపాసిటీ బిల్డింగ్ పై నిర్వహిస్తున్న ఐదు రోజుల శిక్షణ కార్యక్రమానికి అకాడమిక్ గైడెన్స్ సెల్ హైదరాబాద్ నుండి విచ్చేసిన గుర్రం వెంకటేశ్వర్లు కెపాసిటీ బిల్డింగ్ పై ఒక ప్రత్యేక కార్యక్రమం క్రమం నిర్వహించారు ఈ కార్యక్రమానికి వలిగొండ మండల విద్యాధికారి సుంకోజు భాస్కర్ కోర్స్ డైరెక్టర్ గా ఉంటూ గత మూడు రోజులుగా శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెలుగు, గణితం, ఆంగ్లం, పరిసరాల విజ్ఞానం గురించిన విషయాలపై పూర్తి అహగాహన కల్పించడం కోసం ఎనిమిది మంది రిసోర్స్ పర్సన్స్ తో శిక్షణ కార్యక్రమం నిర్వహిస్తున్నారు. ఈ శిక్షణ కార్యక్రమంలో రిసోర్స్ పర్సన్స్ ఆలకుంట శ్రీనివాస్, వై వి.ఎన్ రెడ్డి, లింగయ్య, బిక్షపతి, కృష్ణమూర్తి, బిక్షమయ్య, రమేష్, శ్రీధర్ మరియు మండల పరిధిలోని 80 మంది ఉపాధ్యాయులు పాల్గొన్నారు.





### మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి పరామర్శ

**క్రైమ్ మిర్రర్ వలిగొండ :** వలిగొండ మండలంలోని టేకుల సోమరం గ్రామానికి చెందిన టిఆర్ఎస్ పార్టీ నాయకుడు పనుమటి విజయ్ భాస్కర్ రెడ్డి కుమారుడు కృష్ణకాంత్ రెడ్డి ఇటీవల మరణించిన విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు తుమ్మల వెంకట్ రెడ్డి, పనుమటి మమత,మాజీ ఎంపిటిసి చేగూరి భారతమ్మ, గోపాల్, గ్రామశాఖ అధ్యక్షుడు చేగూరి జంగయ్య ,పడమటి అనంతరెడ్డి, వెంకట్రామ్ రెడ్డి, బాలనరసింహ , సత్తిరెడ్డి, కలుకూరి వెంకటేష్, కాసుల పరమేష్, చేగూరి నరసింహ, సుబూరు నరసింహ, జాంగీర్ పాల్గొన్నారు.



# తాగునీటి సమస్యకు పైప్ లైన్ త్వరలోనే పూర్తి చేస్తాం : కార్పొరేటర్ హామీ

**హయత్ నగర్, క్రైమ్ మిర్రర్ :** హయత్ నగర్ డివిజన్ పరిధిలోని శ్రీ దుర్గానగర్ కాలనీలో తాగునీటి సమస్యలను పరిష్కరించేందుకు సంబంధిత శాఖలతో చర్చించి త్వరితగతిన పైప్‌లైన్ ఏర్పాటు చేస్తామని డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి హామీ ఇచ్చారు. కాలనీలో పెరిగిన జనాభాకు అనుగుణంగా తాగునీటి అవసరాలు తీరడం లేదని గుర్తించిన కాలనీ సంక్షేమ సంఘం సభ్యులు, కార్పొరేటర్‌ను వారి నివాసంలో కలిసి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా నవజీవన్ రెడ్డి మాట్లాడుతూ మౌలిక సదుపాయాల కల్పనకు మా ప్రాధాన్యం ఉంటుంది. కాలనీవాసులు ఎదుర్కొంటున్న తాగునీటి సమస్యను పరిష్కరించేందుకు అధికారులు, ఇంజనీరింగ్ విభాగంతో సమన్వయం చేసి ప్రణాళిక ప్రకారం పనులు చేపడతాం అని తెలిపారు. కార్పొరేటర్ స్పందనపై కాలనీవాసులు సంతృప్తి వ్యక్తం చేశారు. త్వరిత కాలంలో తాగునీటి పైప్‌లైన్ ఏర్పాటు పూర్తవుతుందన్న ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కాలనీ గౌరవ అధ్యక్షులు సత్యనారాయణ, అధ్యక్షులు బీరప్ప యాదవ్, సంఘ సభ్యులు కామోజీ శ్రీనివాస్ నాయి, సావిత్రమ్మ, పుష్పలత, స్వాతి, మంజులత, కాలనీవాసులు పాల్గొన్నారు.

## రామగుండం పోలీస్ కమీషనరేట్ బదిలీ పై వెళ్తున్న ఏసీపీ రాఘవేంద్ర రావు, ఇన్స్పెక్టర్ ప్రేమ్ లకు ఘన వీడ్కోలు

**పెద్దపల్లి జిల్లా క్రైమ్ మిర్రర్ న్యూస్ :** రామగుండం పోలీస్ కమీషనరేట్ స్పెషల్ బ్రాంచ్ విభాగంలో ఏసీపీ గా సేవలందించిన ఏసీపీ రాఘవేంద్ర రావు ఇటీవల ఏసీపీ, %రా=% నగర్, హైదరాబాద్ సిటీ, ఇన్స్పెక్టర్ ప్రేమ్ కుమార్, కొమురం భీమ్,ఆసిఫాబాద్ జిల్లాకు బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా సీపీ గారి పోలీసు కార్యాలయంలో ఘనంగా వీడ్కోలు కార్యక్రమం నిర్వహించి రామగుండం పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝా ఏసీపీ రాఘవేంద్ర రావు, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ ప్రేమ్ కుమార్ గార్లకి శాలువా కప్పి, మెమెంటో అందిస్తూ విధుల పట్ల వారి యొక్క అంకితభావం, నిజాయితీ, క్రమశిక్షణ, నిబద్ధతతో వారు నిర్వర్తించిన విధులను సీపీ అభినందించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపి అడ్మిన్ సి. రాజు, ఏ ఆర్ ఏసీపీ ప్రతాప్, ఏఓ శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.



# వైదేహి నగర్ పార్కులో ఓపెన్ జిమ్ ప్రారంభం – కార్పొరేటర్ మొద్దు లచ్చి రెడ్డి

### సీనియర్ సిటిజన్స్ సంక్షేమానికి రూ.50,000 విరాళం

**ఎల్.బి నగర్, క్రైమ్ మిర్రర్ :** బి.యన్. రెడ్డి డివిజన్ పరిధిలో వైదేహి నగర్ కాలనీ అభివృద్ధిలో భాగంగా రూ.10 లక్షల వ్యయంతో స్వామి వివేకానంద పార్కులో ఏర్పాటు చేసిన ఓపెన్ జిమ్ పరికరాలను జిహెచ్ఎంసి కార్పొరేటర్ మొద్దు లచ్చి రెడ్డి బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా కాలనీ వాసులు కార్పొరేటర్ కి కృతజ్ఞతలు తెలియజేసి, పార్కు అభివృద్ధికి తీసుకున్న చొరవపై అభినందనలు తెలిపారు. జిమ్ ప్రారంభోత్సవ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ కాలనీ అభివృద్ధి ఓ నిరంతర ప్రక్రియ. ఒక్కొక్కటిగా సమస్యలు పరిష్కారమవుతూ, అవసరమైన మౌలిక సదుపాయాలు అందించేందుకు కృషి చేస్తాను అని హామీ ఇచ్చారు. సీనియర్ సిటిజన్స్ సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని, కార్పొరేటర్ తన వ్యక్తిగత నిధుల నుండి రూ. 50,000 విరాళాన్ని వైదేహి నగర్ సీనియర్ సిటిజన్ వెల్ఫేర్ అసోసియేషన్‌కి అందజేశారు. ఈ మొత్తాన్ని సంఘ అధ్యక్షుడు సిహెచ్ మల్లేశం మరియు కోశాధికారి జయరామ్ శర్మలకు అందజేశారు. ఈ కార్యక్రమంలో కాలనీ



అధ్యక్షుడు దామోదర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి పిహెచ్. వెంకటేశ్వర్లు, జై కిషన్ రావు, శివరాం ప్రసాద్, నామ కోటేష్, నరసింహారెడ్డి, జంగారెడ్డి, సురేష్, శ్రీమతి సుజాత, డాక్టర్ రాజగోపాల్, అచ్చయ్య తదితరులు పాల్గొన్నారు. అలాగే సీనియర్ సిటిజన్ అసోసియేషన్‌కి చెందిన వెంకటేశ్వరరావు, రామన్ చౌదరి, అప్పారావు, జైరామ్ శర్మ మరియు పార్టీ నాయకుడు సురేష్ కుమార్ తదితరులు హాజరయ్యారు.

# కుంట్లగూడెంలో రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమం

**చౌటుప్పల్, క్రైమ్ మిర్రర్:** యాదాద్రి భువనగిరి జిల్లా, చౌటుప్పల్ మండలం, కుంట్లగూడెం గ్రామంలోని రైతు వేదిక వద్ద మండల వ్యవసాయ అధికారి ముత్యాల నాగరాజు అధ్యక్షతన రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రొఫెసర్. జయశంకర్ వ్యవసాయ విశ్వ విద్యాలయం శాస్త్రవేత్తలు డాక్టర్ ఎం సుజాత, డాక్టర్ వాణిశ్రీ, డాక్టర్ వి.సునీత లు హాజరై మాట్లాడుతూ... వ్యవసాయ%శీ%లో చేపట్టవలసిన సస్యరక్షణ చర్యల గురించి తక్కువ పెట్టుబడితో అధిక లాభాలు ఆర్జించే పద్ధతులు, తక్కువ యూరియా వాడి సాగు ఖర్చు తగ్గించుట అవసరం మేరకు రసాయనాలను వినియోగించడం వాటి గురించి రైతులకు వివరించారు. ఎరువులు, పురుగు మందులు కొన్నపుడు వాటి రసీదులను పంట కాలం పూర్తి అయ్యేవరకు రైతుల భద్రపరుచుకోవాలని సూచించారు. సాగునీటిని ఆదా చేసే మార్గాలను, పంట మార్పిడి, చెట్లను పెంచుట, వరి, పత్తి, కంది పంటలలో తీసుకోవలసిన సస్య రక్షణ గురించి, మేలైన విత్తన వంగడాల గురించి, భూసారా పరీక్షల ప్రాముఖ్యత గురించి వివరించారు. వరి కొయ్యలను తగులబెట్టకుండా భూమిలో కలియ దున్నలాని, మండలంలో జీలుగా సబ్సిడీ పై అందుబాటులో ఉన్నదని రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అనంతరం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య మాట్లాడుతూ... గతంలో తంగేడు, వేప, కానుగు మొక్కల ఆకులను భూమిలో వేసి రైతులుకలియ దున్నెవారని, ప్రస్తుతం ఆ పరిస్థితులు లేవన్నారు. కావున ప్రభుత్వం సబ్సిడీ పై వచ్చే జీలుగ ను ఉపయోగించుకోవాలన్నారు. ప్రతి రైతు భూసార పరీక్ష చేసుకోవాలని భూసారా పరీక్ష ఫలితాల ఆధారంగా మాత్రమే ఎరువులు వాడాలన్నారు. వ్యవసాయ అధికారులను సంప్రదించి మాత్రమే ఎరువులు, పురుగు మందులు వాడాలని రైతులకు తెలిపారు. ఈ కార్యక్రమం లో వ్యవసాయ విస్తరణ అధికారి ఎం శంకరయ్య, ఏ ఎం సి డైరెక్టర్స్ చప్పిడి సంజీవ రెడ్డి, శ్రీకాంత్, పిఎసిఎస్ మాజీ చైర్మన్ అంజయ్య, రైతులు పాల్గొన్నారు.



# ఘనంగా శ్రీ పంచముఖ హనుమాన్ జయంతోత్సవాలు

**చౌటుప్పల్, క్రైమ్ మిర్రర్:** యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలో గురువారం హనుమాన్ జయంతోత్సవం సందర్భంగా మణికంఠ సాయి శ్రీనివాస్ కాలనీలో శ్రీశ్రీశ్రీ మరుద్వత, మద్దెలమ్మ దేవాలయంలో ప్రతిష్ఠించిన శ్రీశ్రీశ్రీ పంచముఖ హనుమాన్ కు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి భక్తులకు అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం మరుద్వతీ మాత భజన మండలి వారిచే ఏర్పాటుచేసిన భజన సంకీర్తనను భక్తులు తిలకించారు. ఈ కార్యక్రమములో దేవాలయ వ్యవస్థాపక అధ్యక్షులు గోశిక స్వామి, కార్యదర్శి గోశిక రవి, గుర్రం నరసింహ, గంజి రామచంద్రం, జెల్ల నరసింహ, వనం రాజు, బాల్యం చంద్రయ్య, కోడి వనిత వనం, జయశ్రీ, గోశిక సుమతి, గోశిక కరుణాకర్, వనం ధనంజయ, గోశిక పురుషోత్తం, బడుగు శ్రీరాములు, రాపోలు శ్రీరాములు, బడుగు బాలరాజు, గోశిక అంజయ్య, గోశిక నరేందర్, లక్ష్మీనారాయణ, గోశిక పాండు, గోశిక ప్రభాకర్, సింహాచలం, గోశిక బాలు, మత్స్యగిరి, చిక్క నరహరి, గంగాదేవి రమేష్, మసరం యాదగిరి, పిల్లలమర్రి యాదగిరి, కోడి నరసింహ, కాలనీవాసులు పాల్గొన్నారు.

# బీజేపీ నూతన కమిటీ సభ్యులకు నియామక పత్రాలు అందజేత

**చౌటుప్పల్, క్రైమ్ మిర్రర్:** భారతీయ జనతా పార్టీ చౌటుప్పల్ మండలం కమిటీ విస్తరణలో భాగంగా కమిటీలో నూతనంగా నియామకమైన సభ్యులకు నియామక పత్రాలను మండల అధ్యక్షులు కైరంకొండ అశోక్ నేత వారి చేతిలో మీదుగా నియామక పత్రాలను గురువారం వారికి అందజేశారు. మండల ఉపాధ్యక్షులుగా నాటి మల్లేశం, ఊదరి దివ్య, పన్ను శ్రీనివాస్ రెడ్డి, పులిగిల్ల శ్రీనివాస్ చారి, మండల ప్రధాన కార్యదర్శిగా శేఖర్ గౌడ్, గ్యాస్ అశోక్ రెడ్డి, కార్యదర్శులుగా బర్మా నాగరాణి, పగిళ్ల లింగారెడ్డి, చింతల ఎల్లేష్ యాదవ్, కమిటీ సభ్యులుగా మనం సత్యనారాయణ, తోకల మహేందర్ రెడ్డి లకు నియామక పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో మునుగోడు అసెంబ్లీ కన్వీనర్ దూడల బిక్షం గౌడ్, గుజ్జుల సురేందర్ రెడ్డి, కంచర్ల గోవర్ధన్ రెడ్డి, చినుకని మల్లేష్ యాదవ్, మున్సిపల్ అధ్యక్షులు కడారి కల్పన, ఉబ్బు బుచ్చయ్య, కట్ట కృష్ణ, దుర్గయ్య, కడారి అయిలయ్య, అల్మాసిపేట గౌతం, పబ్బు వంశీ గౌడ్, ఉప్మాగుల నాగరాజు, ఊదరి ప్రసాద్, మొర నాగేష్ తదితరులు పాల్గొన్నారు.



# ఉపాధ్యాయులు తమ భోధనా నైపుణ్యాలను మెరుగు పరుచుకోవాలి

**క్రైమ్ మిర్రర్, కల్వకుర్తి:** ప్రభుత్వ పాఠశాలలపై నమ్మకం కలిగేలా ప్రతి ఉపాధ్యాయుడు తమ భోధనా పద్దతులను కాలానికి అనుగుణంగా మెరుగు పరుచుకోని, ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదు శాతాన్ని పెంచాల్సిన ఆవశ్యకత ఎంతైనా అవసరం ఉందని రాష్ట్ర పాఠశాల విద్యాశాఖ అదనపు సంచాలకులు లింగయ్య ఉపాధ్యాయులకు సూచించారు. గురువారం కల్వకుర్తి పట్టణంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో గజిటెడ్ ప్రధానోపాధ్యాయులకు లీడర్ షిఫ్ క్వాలిటీ, కంటిన్యూఎస్ ప్రొఫెషనల్ డెవలప్మెంట్ పై కొనసాగుతున్న శిక్షణ తరగతుల కార్యక్రమాన్ని ఆయన సందర్శించి, శిక్షణ కార్యక్రమంలో పాల్గొంటున్న ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, వంగూరు మండల ఉపాధ్యాయులను ఉద్దేశించి అడిషనల్ డైరెక్టర్ స్కూల్ ఎడ్యుకేషన్ లింగయ్య దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వం ఆలోచనలకు అనుగుణంగా ఉపాధ్యాయులందరూ ఈ 5 రోజుల శిక్షణ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకొని విద్యార్థుల విద్యా ప్రమాణాలను మెరుగుపరచాలని పిలుపునిచ్చారు. టీచర్లందరూ ఈ శిక్షణలో నేర్చుకున్న అంశాలను తరగతి గదిలో అమలు చేసి తెలంగాణ రాష్ట్రాన్ని విద్యా ప్రమాణాల పరంగా ముందు వరుసలో నిలబెడతారనే నమ్మకం, విశ్వాసం తనకు ఉందని ఆయన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతి సంవత్సరం ప్రభుత్వ పాఠశాలలు, విద్యా వ్యవస్థ బలోపేతానికి సంవత్సరానికి 17 వేల కోట్ల రూపాయలు ఖర్చు చేస్తుందని, రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలల్లో చదివి 16 లక్షల 80 వేల మంది విద్యార్థులు విద్యను అభ్యసిస్తున్నారు. 1 లక్షా 10 వేల మంది ఉపాధ్యాయులు పాఠశాలలో విధులు నిర్వహిస్తున్నారని ఆయన తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి ఉపాధ్యాయులు మరింత సమర్థవంతంగా



తమ బాధ్యతలను నిర్వహించేలా కృషి చేయాలని సూచించారు. ప్రతి పాఠశాల ప్రధానోపాధ్యాయుడు విధిగా తరగతి గదిలో పాఠ్యాంశాలను బోధించాలని సూచించారు. స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు, మండల విద్యాధికారులు తమ పర్యవేక్షణలో మెరుగైన బోధన పద్ధతులను ఉపాధ్యాయులు అవలంబించేలా చూడాలని సూచించారు. టీచర్లు తమ బెస్ట్ ప్రాక్టిసెస్ ద్వారా విద్యార్థుల విద్యా ప్రమాణాలను పెంచి, ప్రభుత్వ పాఠశాల నమోదును కూడా పెంచాలన్నారు. ప్రాథమిక స్థాయిలో విద్యా ప్రమాణాలు పెంచడానికి ఫౌండేషనల్ లిటరసీ అండ్ న్యూమరసీ (ఎఫ్ ఎల్ ఎన్) కార్యక్రమానికి అత్యధిక ప్రాముఖ్యతనిచ్చి విద్యార్థులందరూ ధారాళంగా చదవడం, రాయడం వంటి అంశాలపై ఉపాధ్యాయులందరూ ప్రత్యేక దృష్టి సారించాలని ఆయన సూచించారు. ఈ శిక్షణ కార్యక్రమంలో సెక్టోరియల్ అధికారి బరపటి వెంకటయ్య, టెస్ట్ బుక్ మేనేజర్ మానపాడు నరసింహ, వంగూరు మండల ఎంఈఓ మురళి మనోహరా చారి, డిస్టిక్ రిసోర్స్ పర్సన్స్, ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## స్పెషల్ ఎడ్యుకేషన్ టీచర్స్ అసోసియేషన్ ఖమ్మం జిల్లా కమిటీ ఎన్నిక

**-జిల్లా అధ్యక్షుడిగా మారగాని లక్ష్మీనారాయణ**

**-కార్యదర్శిగా కోనేసి శ్రావణి నాయుడు**

**ఖమ్మం మే 22( క్రైమ్ మిర్రర్ ):** ప్రత్యేక విద్య ఉపాధ్యాయుల సంఘం ఖమ్మం జిల్లా అధ్యక్షుడిగా మారగాని లక్ష్మీనారాయణ కార్యదర్శిగా కోనేసి శ్రావణి నాయుడు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. గురువారం జిల్లా కేంద్రంలో ఓ ప్రైవేట్ పాఠశాలలో జరిగిన ప్రత్యేక ఉపాధ్యాయుల సమావేశంలో జిల్లా కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్ష కార్యదర్శులు మాట్లాడుతూ ప్రత్యేక ఉపాధ్యాయులకి ప్రభుత్వం నుంచి రావాల్సిన సదుపాయాలు హక్కుల సాధనకై కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు రాష్ట్ర కమిటీ సభ్యులు ఎం శివకుమార్ టీ రవికుమార్ కోశాధికారి వై సూరయ్య ఉపాధ్యక్షులు వి వీరన్న సంయుక్త కార్యదర్శి పి నరేష్ గౌరవ సలహాదారులు ఇ నరేష్ ఎం కృష్ణయ్య ఎన్ మహేష్ ఎం చంద్రావతి ఇతర ప్రత్యేక విద్య ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## తక్కలపల్లి లోముందస్తు బడిబాట కార్యక్రమం...!

**జగిత్యాల జిల్లా బ్యూరో (క్రైమ్ మిర్రర్)** మల్యాల మండలం తక్కలపల్లి పరిషత్ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాద్యాయులు శంకరయ్య ఆద్వర్యంలో అన్ని వీధుల్లో ఉపాద్యాయులు తిరిగి విద్యార్థుల ఇళ్ల వద్దకు వెళ్ళి ప్రభుత్వ పాఠశాల గురించి గ్రామ ప్రజలకు వివరిస్తూ పిల్లల్ని ప్రభుత్వ పాఠశాల లో చేర్పించమని, ప్రచార పత్రాలను అందిస్తూ తక్కలపల్లి గ్రామంలో ముందస్తు బడిబాట కార్యక్రమం నిర్వహించరు. ఈ కార్యక్రమం లో ఉపాద్యాయులు మమత, సుజాత, శివకూమార్, గంగాధర్ పాల్గొన్నారు. గ్రామ ప్రజలు, మహిళలు అందరు కూడా ఈ సంవత్సరం ప్రభుత్వ పాఠశాల కు పిల్లల్ని పంపిస్తామని అన్ని తెలిపారు.

## లక్కారంలో అంగరంగ వైభవంగా శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి జయంతి ఉత్సవాలు

**చౌటుప్పల్, క్రైమ్ మిర్రర్:** యాదాద్రి భువనగిరి జిల్లా, చౌటుప్పల్ లక్కారం గ్రామం 7వ వార్డులోని శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి జయంతి ఉత్సవాలను గురువారం శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా దేవాలయ కమిటీ సభ్యులు పాల్గొని ప్రత్యేక పూజలను నిర్వహించారు. పూజా కార్యక్రమాల అనంతరం భక్తులకు అన్న ప్రసాద వితరణ కార్యక్రమమును నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఆకుల ఇంద్రసేనారెడ్డి, మాజీ ఎంపిటిసి కాసర్ల శ్రీనివాస్ రెడ్డి, తాజా మాజీ కౌన్సిలర్ కొయ్యాడ సైదులు గౌడ్, దేవాలయ కమిటీ గౌరవ సలహాదారులు పాశం సంజయ్ బాబు, పాశం రఘుపతి, ఆకుల ధర్మయ్య, లందగిరి భీమయ్య, గౌరవ అధ్యక్షులు లందగిరి వెంకటేష్, అధ్యక్షులు మునుకుంట్ల మల్లేశం గౌడ్, ఉపాధ్యక్షులు కానుగు శేఖర్, ప్రధాన కార్యదర్శి కుడుముల బస్వా రెడ్డి, కోశాధికారి మన్నెం శంకర్, సహాయ కార్యదర్శి పాలెం సుమన్ గౌడ్, కమిటీ సభ్యులు కానుగు సతీష్, పి నరేష్, ఆకాష్ ప్రజా ఫౌండేషన్ చైర్మన్ దుబ్బాక ఆకాశ రెడ్డి, లందగిరి యాదయ్య, గుండెబోయిన ఐలయ్య యాదవ్, పెద్దిరెడ్డి సాయి, దేశట్ల రాజు, లందగిరి ఉమారాణి, పాశం ప్రేమలత, ఆకుల యాదమ్మ, పాశం సావిత్రమ్మ, కానుగు లిఖిత, కుడుముల మాధవి, మునుకుంట్ల శారద, దేవాలయ పురోహితులు రాచకొండ భాస్కరాచారి, గ్రామ ప్రజలు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.





## శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో సీతారామచంద్ర స్వామి వారి కళ్యాణ మహోత్సవము

**క్రైమ్ మిర్రర్ ప్రతినిధి, చౌటుప్పల్ :** చౌటుప్పల్ మున్సిపాలిటీ లో శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో ఎం ఆర్ ఆర్ గార్డెన్ 2 నందు సీతారామచంద్ర స్వామి వారి కళ్యాణ మహోత్సవమునకు మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి లక్ష్మీ దంపతులు లక్కారం గ్రామంలో కళ్యాణోత్సవంలో పాల్గొని స్వామివారి తీర్థప్రసాదాలు స్వీకరించి అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. దేవాలయ కమిటీ గౌరవ ధ్యక్షులు లందగిరి భీమయ్య శాలలతో ఘనంగా సన్మానించినారు ఈ కార్య క్రమంలో పాల్గొన్న నాయకులు మాజీ జెడ్పిటిసి చిలుకూరి ప్రభాకర్ రెడ్డి,దుబ్బాక శశిధర్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ కొయ్యడ సైదులు గౌడ్,కాసర్ల శ్రీనివాసరెడ్డి మంజుల, పాశం సంజయ్ బాబు దుబ్బాక ఆకాష్ రెడ్డి, ఆకుల ఇంద్రసేనారెడ్డి, మునుకుట్ల మల్లేశం గౌడ్,లందగిరి వెంకటేశం,కానుగు శేఖర్,ఆకుల ధర్మయ్య, పాశం రఘుపతి,కుడుముల బసవ రెడ్డి, కానుగు సతీష్,పాలెం సుమన్,నందగిరి అరుణ్ కుమార్, సాయికుమార్, విష్ణు,కానుగు ప్రవీణ్,సోమనబోయిన శివశంకర్,పెద్దిరెడ్డి శ్రీను గ్రామ ప్రజలు,భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా హనుమాన్ జయంతి వేడుకలు

**క్రైమ్ మిర్రర్, మల్కాజ్ గిరి:** హనుమాన్ జయంతి సందర్భంగా గురువారం సఫిల్ గూడా కృప కాంప్లెక్స్ లో సంజీవ్, ప్రశాంత్ రాజు యాదవ్ ఆధ్వర్యంలో హనుమాన్ ఫోటోకి పూలమాల వేసి పూజ నిర్వహించారు. అనంతరం ప్రజలకు అన్న ప్రసాదం,తాగు నీరు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమా ని కి ముఖ్య అతిదిగా మల్కాజ్గిరి కార్పొరేటర్ ఊరపల్లె శ్రవణ్ కుమార్ బిజెపి ఓబీసీ తెలంగాణ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డి సంతోష్ కుమార్ మాట్లాడుతూ శ్రీ శ్రీరామ చంద్ర ప్రభు ఆశీస్సులు మీపై ఎల్లప్పుడూ ఉండాలని మరియు హనుమంతుని పవిత్ర తేజస్వితో మీ జీవితమంతా ధైర్యంగా ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో విజయవంతంగా సాగాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నందు యాదవ్, శ్రీకాంత్ ముదిరాజ్, ఉడుత నవీన్, మురళి గౌడ్, చిరంజీవి శర్మ, ప్రభాకర్ గౌడ్,ప్రసన్న, వీరేష్ యాదవ్, కుమార్, ఆనంద్, సుహాసిని,తిరుమల దేవి, మురళి, రాచకొండ మహేష్,శ్రీనివాస్, వెంకట్ భక్తులు ప్రజలు వివిధ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## పేదోడి సొంతింటి కల కాంగ్రెస్ ప్రభుత్వంతోనే సాధ్యం...!

**క్రైమ్ మిర్రర్ వికారాబాద్ జిల్లా ప్రతినిధి:** పేదోడి సొంతింటి కల కాంగ్రెస్ ప్రభుత్వం తోనే సాధ్యమవుతుందని చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య అన్నారు. గురువారం వికారాబాద్ జిల్లా నవాబుపేట మండలం చించల్ పేట్ గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి భూమి పూజ చేసి పనులను చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదల అభివృద్ధి లక్ష్యంగా సీఎం రేవంత్ రెడ్డి పని చేస్తున్నారన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ప్రతి గ్రామానికి ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేస్తామని చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం పేదల ప్రభుత్వమని నిరుపేదలకు ఎప్పుడు అండగా ఉంటుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ రామ్ రెడ్డి, ఏఎంసీ చైర్మన్ రాథోడ్ గీత సింగ్, గుడ్డి మల్కాపూర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ రావుగారి వెంకట్ రెడ్డి, ఎఎంసి వైస్ చైర్మన్ బల్వంత్ రెడ్డి, ఎంపీడీవో అనురాధ, ఏఎంసి డైరెక్టర్లు నరసింహారెడ్డి, ఖదీర్, రాజశేఖర్ రెడ్డి, మాజీ సర్పంచ్ శ్రీనివాస్, నాయకులు నాగిరెడ్డి, ప్రభాకర్, సుధాకర్, రవీందర్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శి, తదితరులు పాల్గొన్నారు.

## వరద నీటి వల్ల ఇబ్బందులు ఎదుర్కొన్న కాలనీలను పరిశీలించిన కార్పొరేటర్ నర్సింహ గుప్తా

**ఎల్. బి నగర్, క్రైమ్ మిర్రర్ :** గత రాత్రి చోటుచేసుకున్న భారీ వర్షానికి చైతన్యపురి డివిజన్‌లోని ఫణిగిరి, బాబు కాంప్లెక్స్ మరియు న్యూ దిల్‌సుఖ్ నగర్ కాలనీల్లో ఇళ్లలోకి వరద నీరు చేరిన విషయం తెలుసుకున్న స్థానిక కార్పొరేటర్ రంగా నర్సింహ గుప్తా గురువారం ఉదయం ఆయా ప్రాంతాలను సందర్శించారు. బాధితులను పరామర్శించి, జిహెచ్‌ఎంసి మరియు వాటర్ బోర్డ్ అధికారులతో కలిసి తిరిగి, సమస్యలను సమీక్షించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ ప్రజలకు ఇబ్బంది కలగకుండా తక్షణ చర్యలు తీసుకోవాలి. వరదనీరు, సీవెజ్ వాటర్ వల్ల కలిగిన దుర్గంధాన్ని తొలగించాలి. శానిటేషన్ పనులను వేగవంతం చేయాలి, అని డిప్యూటీ కమిషనర్ సుజాత కు ఆదేశించారు. ఈ పర్యటనలో వాటర్ బోర్డు జీఎం బలరామరాజు, డీజీఎం రవివర్మ, జిహెచ్‌ఎంసి శానిటేషన్ ఇన్‌స్పెక్టర్ బుచ్చయ్య పాల్గొన్నారు. కాలనీవాసులు అజయ్, నరేందర్ రెడ్డి, రాంబాబు, రాజేశ్వర్ రావు, పద్మిని, స్వప్నలు, బీజేపీ నాయకులు నవీన్ యాదవ్, నరేందర్ రెడ్డి, రాజేష్, అంజి, మధు, ప్రకాష్ తదితరులు ఈ పర్యటనలో పాల్గొన్నారు.

## కన్నుల పండుగ హనుమాన్ శోభయాత్ర

**రామడుగు, మే 22(క్రైమ్ మిర్రర్):** రామడుగు మండల కేంద్రంలో గురువారం రోజున హనుమాన్ జయంతి సందర్భంగా హనుమాన్ జయంతి వీర హనుమాన్ శోభాయాత్ర వైభవంగా సాగింది. తరలివచ్చిన భక్తులతో దారి పొడవునా జై శ్రీరామ్, జై హనుమాన్ నినాదాలతో భక్తులు హోరెత్తించారు. షాబ్రం గుడి వద్ద ప్రత్యేక పూజల తర్వాత వీర హనుమాన్ శోభయాత్ర ప్రారంభమైంది. బైక్ ర్యాలీతో విద్యానగర్ శివాజీ బొమ్మ వద్ద నుండి షాబ్రం గుడి వద్ద వరకు శోభయాత్ర ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు హనుమాన్ భక్త బృందం, వివిధ గ్రామాల గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు



## భారతదేశానికి ప్రత్యామ్నాయం సోషలిజం

**చౌటుప్పల్, క్రైమ్ మిర్రర్:** భారతదేశానికి ప్రత్యామ్నాయ శక్తిగా సోషలిజమే అని, సోషలిజం ఆశయాల సాధన కోసం విద్యార్థి లోకం కృషి చేయాలని ఎస్ఎఫ్ఐ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ కార్యదర్శి కాడిగళ్ల భాస్కర్ అన్నారు. గురువారం చౌటుప్పల్ మున్సిపాలిటీలోని చందన హైస్కూల్లో ఎస్ఎఫ్ఐ జిల్లా శిక్షణ తరగతులు రెండో రోజు ప్రపంచంలో సోషలిజం క్లాస్ ను కాడిగళ్ల భాస్కర్ బోధించారు, రెండో క్లాసును మతం మతోన్మాదం క్లాస్ ను గడ్డం వెంకటేష్ బోధించారు. భగత్ సింగ్, చేగువేరా చిత్రపటాలకు పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కాడిగళ్ల భాస్కర్ మాట్లాడుతూ... భారతదేశానికి ప్రత్యామ్నాయ శక్తిగా సోషలిజమేనని అన్నారు. కేంద్రంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం తన పూర్తి అధికారాన్ని మతం పేరుతో అడ్డం పెట్టుకొని మతాల పేరుతో తన రాజకీయాన్ని కొనసాగిస్తున్న బిజెపి ప్రభుత్వం కుప్పకూలే రోజులు దగ్గర పడ్డాయన్నారు. కేంద్ర ప్రభుత్వం తన ఏజెండను విద్యార్థి లోకంలో అమలు చేయడానికి నూతన విద్యా విధానం తీసుకువచ్చిందన్నారు. ఈ విద్యా విధానాన్ని వ్యతిరేకంగా విద్యార్థులకు పోరాడాలని, విద్యార్థులు స్వాతంత్రం ప్రజాస్వామ్యం




సోషలిజ లక్షణాలు కలిగినటువంటి ఎస్ఎఫ్ఐ జెండాను కాపాడడం కోసం నిరంతరంగా కష్టపడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు చింతల శివ, లావుడియ రాజు, జిల్లా ఉపాధ్యక్షులు వేముల నాగరాజు, జిల్లా సహాయ కార్యదర్శి తిగుళ్ళ శ్రీనివాస్, జిల్లా కమిటీ సభ్యులు పుట్టల ఉదయ్, మైసూర్ నరేందర్, జిల్లా నాయకులు గాయత్రి, వరుణ్, నందు, సాయి, విక్రమ్, ప్రశాంత్, శివ తదితరులు పాల్గొన్నారు.

## 26 నుండి సర్వేయర్లకు శిక్షణ తరగతులు.

**భద్రాద్రి కొత్తగూడెం మే 22** భూభారతి చట్టంలో రిజిస్ట్రేషన్ల ప్రక్రియకు భూమి సర్వే చేయడం కోసం లైసెన్సు సర్వేయర్లుగా ఎంపికైన వారికి ఈనెల 26 నుండి జూలై 26 వరకు శిక్షణ తరగతులు నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ తెలిపారు. కొత్తగూడెం మైనింగ్ కళాశాలలో లైసెన్స్ సర్వేయర్ల శిక్షణ కోసం జరుగుతున్న ఏర్పాట్లను గురువారం జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన కళాశాలలో తరగతి గదులు, డ్రాయింగ్ రూమ్ లు పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ 426 అభ్యర్థులకు 50 రోజుల పని దినాలలో శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ శిక్షణలో భాగంగా అభ్యర్థులకు ఉదయం 9 గంటలకు క్షేత్రస్థాయిలో శిక్షణ మరియు 10 గంటల నుండి సాయంత్రం ఐదు గంటల వరకు థియరీ మరియు ప్రాక్టికల్స్ నిర్వహించడం జరుగుతుందన్నారు. శిక్షణ కోసం అవసరమైన ప్రొజెక్టర్లు, బోర్డులు తదితర అన్ని పరికరాలు ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. భూభారతి చట్టం అమలులో సర్వేయర్ల పాత్ర కీలకమని కాబట్టి శిక్షణ తరగతులలో



అభ్యర్థులకు భూభారతి చట్టంపై పూర్తి అవగాహన కల్పించాలన్నారు. ఈ పరిశీలనలో ఉమ్మడి ఖమ్మం జిల్లా మైనింగ్ కళాశాలల ఏడి శ్రీనివాస్, డిప్యూటీ ఇన్స్పెక్టర్ డి.శ్రీనివాస్ మరియు మైనింగ్ కళాశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## తెలుగు రాష్ట్రాలలో జ్ఞాన జ్యోతి కోచింగ్ విద్యార్థుల ప్రభంజనం

**వనపర్తి క్రైమ్ మిర్రర్ ప్రతినిధి:** ఆలిండియా సైనిక్ స్కూల్ తుది జాబితా ఫలితాలలో వనపర్తి పట్టణానికి చెందిన జ్ఞాన జ్యోతి సైనిక్ కోచింగ్ సెంటర్ విద్యార్థులు ప్రభంజనం సృష్టించారు. చిత్తూరు జిల్లా కలికిరి సైనిక్ స్కూల్ లో బాలికలతో కలిపి విడుదల చేసిన తుది జాబితా ఫలితాలలో వనపర్తి జ్ఞాన జ్యోతి కోచింగ్ సెంటర్ లో 6 మంది విద్యార్థులు 300 గాను 260 కి పైగా మార్కులతో ఎంపిక కావడం ఈ ప్రాంత వాసులు గర్వ కారణంగా చెప్పుకుంటున్నారు. గత 12 సంవత్సరాలుగా వనపర్తి జ్ఞాన జ్యోతి సైనిక్ కోచింగ్ సెంటర్ నుండి ప్రతి ఏడాది 10 నుండి 15 మంది చొప్పున మ్యాథ్స్ లో 8 మంది విద్యార్థులు 150 కి 150 సాధించడం విశేషం ఆల్ ఇండియా సైనిక్ స్కూల్ ప్రవేశానికి ఎంపికవుతూనే ఉన్నారు. తాజాగా గురువారం కలికిరి సైనిక్ స్కూల్ విడుదల చేసిన తొలి జాబితాలో జ్ఞాన జ్యోతి సైనిక్ కోచింగ్ సెంటర్ నుండి 99 % మంది విద్యార్థులు క్వాలిఫై కావడం లో ఇందుకు కృషి చేసిన ఉపాధ్యాయ బృందానికి, కరస్పాండెంట్ ఓమేష్ రెడ్డికి, సహకరించిన పిల్లల తల్లిదండ్రులకు కోచింగ్ సెంటర్ అధ్యాపకులు అభినందనలు తెలియజేశారు..

## జర్నలిస్టు కుటుంబాన్ని పరామర్శించిన డిసిసి అధ్యక్షులు

**హత్నూర, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి మే 22** సీనియర్ జర్నలిస్టు హత్నూర ప్రెస్ క్లబ్ మాజీ అధ్యక్షులు గుండ్ల మాచునూర్ గ్రామానికి చెందిన శ్రీహరి కుటుంబాన్ని గురువారం నాడు మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్ పరామర్శించారు. జర్నలిస్టు శ్రీహరి తండ్రి సాయిలు ఈనెల 18న హఠాన్మరణం చెందాడు. ఈ విషయం తెలుసుకున్న ఆంజనేయులు గౌడ్, గుండ్ల మాచూనూర్ లోని వారి స్వగృహానికి వెళ్లి పెద్ద కుమారుడు యాదగిరి, శ్రీహరి కుటుంబీకులతో మాట్లాడి సానుభూతి తెలిపారు. ఆయన వెంట నర్సాపూర్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రిజ్వాన్, కాంగ్రెస్ పార్టీ హత్నూర మండల కార్యదర్శి జగన్ యాదవ్, గుండ్ల మాచూనూర్ గ్రామ కమిటీ అధ్యక్షులు శేరి వెంకటేశం, మహేష్, నాగరాజు శ్రీనివాస్ విక్రం తదితరులు ఉన్నారు.





## సొంత నిధులతో రోడ్డు గుంతలు పూడ్చిన మాజీ మత్స్యగిరి గుట్ట డైరెక్టర్ కసిరబోయిన లింగయ్య యాదవ్

**వలిగొండ, మే 22(క్రైమ్ మిర్రర్):** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం అరూర్ గ్రామం నుండి మత్స్యగిరి గుట్టకు వెళ్ళే దారిలో రోడ్డు గుంతలు ఉండటంతో ఆరూర్ గ్రామ యాదవ సంఘం అధ్యక్షులు మాజీ మత్స్యగిరి గుట్ట డైరెక్టర్ కసిరబోయిన లింగయ్య యాదవ్, సొంత నిధులతో 3 ట్రిప్పుల మట్టి పోసి గుంతలు పూడ్చడం జరిగింది. ఈ కార్యక్రమంలో కసిరబోయిన నరసింహ, సాయిమల్లు, సోమయ్య,మహేష్ ,మనినందన్, జక్కిడి నర్సిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు

## రాష్ట్రంలో ఇంటర్మీడియట్ గురుకులాలు ఎత్తివేయాలనే నిర్ణయం వెనక్కి తీసుకోవాలి: ఎస్ఎఫ్ఐ

**దామరచర్ల మండల కార్యదర్శి వీరన్న నాయక్ డిమాండ్**

**క్రైమ్ మిర్రర్ ప్రతినిధి:** దామరచర్ల: భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ దామరచర్ల మండల కార్యదర్శి వీరన్న నాయక్ పత్రిక ప్రకటనలో మాట్లాడుతూ రాష్ట్రంలో సాంఘీక సంక్షేమ శాఖ పరిధిలో 12 గురుకుల ఇంటర్మీడియట్ కళాశాలలు ఎత్తివేయాలనే నిర్ణయం తక్షణమే వెనక్కి తీసుకోవాలని భారత విద్యార్థి ఫెడరేషన్(ఎస్ఎఫ్ఐ) డిమాండ్ చేస్తోంది. రాష్ట్రంలో గురుకులాలు ద్వారా పేద వర్గాలకు ప్రధానంగా అణగారిన విద్యార్థులకు ఇంటర్ విద్య అందుతోంది. నేడు కార్పోరేట్ కళాశాలలు లక్షల రూపాయల ఫీజులు వసూళ్లు చేస్తున్న నేపథ్యంలో ఈ గురుకులాలలో చదువుతున్న విద్యార్థులకు ఆసరాగా ఉన్నాయి. వాటిని ఇప్పుడు ఎత్తివేయడం ద్వారా పేద విద్యార్థులకు చదువు దూరం అవుతుంది. ఈ నిర్ణయం ప్రభుత్వం తక్షణమే వెనక్కి తీసుకోని ఈ గురుకులాలను కొనసాగించాలి. పేద విద్యార్థులకు ఆసరాగా ఉన్న విద్యాసంస్థలను అభివృద్ధి చేసి మరింత మందికి అడ్మిషన్లు ఇచ్చి చదువు అందేలా చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ డిమాండ్ చేస్తోంది. తక్షణమే ఈ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని లేకుంటే రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలు చేస్తామని తెలిపారు.

# రైతు ముంగిట్లో శాస్త్రవేత్తల కార్యక్రమం సద్వినియోగం చేసుకోవాలి

**చౌటుప్పల్, మే 22(క్రైమ్ మిర్రర్):** యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండల పరిధిలోని కుంట్లగూడెం గ్రామంలో రైతు వేదిక దగ్గర రైతు ముంగిట్లో శాస్త్రవేత్తల కార్యక్రమం ఏర్పాటు చేసిన సందర్భంగా పారా లీగల్ వాలంటరీ దబ్బటి శేఖర్ రైతులకు కుమారుల నుండి భవిష్యత్తులో ఎదురయ్యే సమస్యల గురించి 60 సంవత్సరాల వయసు ఉన్న వారందరూ వయవృద్ధుల పౌరుల నిర్వహణ , రక్షణ, సంక్షేమ చట్టం -2007 ఉన్నదని కుమారులు బాగోగులు చూడకుండా ఇబ్బందులు గురి చేస్తే వయోవృద్ధుల పౌరుల నిర్వహణ ,రక్షణ, సంక్షేమ చట్టం -2007 ప్రకారం ఆర్డిఓ కు ఫిర్యాదు చేయాలని అక్కడ మీకు న్యాయం జరగకపోతే కలెక్టర్ కు ఫిర్యాదు చేయాలని వృద్ధుల హెల్ప్ లైన్ నెంబర్ 14567 కాల్ చేయాలని తదితర అంశాలపై అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భువనగిరి ఏ డి ఏ వెంకటేశ్వర్ రావు , మండల వ్యవసాయ అధికారి ముత్యాల నాగరాజు, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య , పిఏసిఎస్ వైస్ చైర్మన్ చెన్నగోని అంజయ్య , శాస్త్రవేత్తలు , ఏఈఓ



మస్కు శంకరయ్య , వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ సంజీవరెడ్డి , శ్రీకాంత్ కుంట్లగూడెం, నేలపట్ల, జై కేసారం రైతులు తదితరులు పాల్గొన్నారు.

# గిరిజన మహిళ సొసైటీలకే ఇసుక ర్యాంపులు

**భద్రాద్రి కొత్తగూడెం మే 22** గిరిజన గ్రామాల్లో పిసా యాక్ట్ ప్రకారం ఆదివాసీ గిరిజన మహిళలు సొంతంగా ఇసుక ర్యాంపులు నడుపుకొని జీవనోపాధి పెంపొందించుకొని, తమ గ్రామాలలోని కుటుంబాలకు ఉపాధి అవకాశాలు పొందడానికి ఆ గ్రామంలోని గిరిజన మహిళా సొసైటీలకే పూర్తిస్థాయిలో బాధ్యతలు అప్పగించడం జరుగుతుందని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ అన్నారు. గురువారం నాడు ఐటీడీఏ సమావేశం మందిరంలో ఏజెన్సీ ప్రాంతంలోని ఇసుక ర్యాంపులు నిర్వహిస్తున్న మహిళా సొసైటీలతో ఒక రోజు నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా సొసైటీ మహిళలతో ఆయన మాట్లాడుతూ.. ఐటీడీఏ భద్రాచలం పరిధిలో ఇసుక ర్యాంపులు నిర్వహిస్తున్న గిరిజన మహిళలు కాంట్రాక్టర్లను, బినామీలను నమ్మి ఇసుక ర్యాంపుల నిర్వహణ వారికి అప్పగించకుండా మహిళలందరూ ఐకమత్యంగా ఉండి గోదావరిలో నుండి ఇసుక వెలికితీత, నిర్వహణ బాధ్యత, ఉత్పత్తి స్థాయిలో ఏజెన్సీ ప్రాంతంలోని ఆయా గ్రామాల పరిధిలో ఉన్న సొసైటీలు సొంతంగా ఇసుక ర్యాంపులు నిర్వహించుకోవడానికి, తద్వారా ఏజెన్సీ ప్రాంతంలోని గిరిజన కుటుంబాలు ఆర్థికంగా అభివృద్ధి చెంది జీవనోపాధి పెంపొందించుకోవడానికి ఈ అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగిందని అన్నారు. అంతకుముందు ఇసుక ర్యాంపుల నిర్వహణ తీరు, ఎదుర్కొంటున్న సమస్యలను మహిళలను అడిగి తెలుసుకున్నారు. ఇసుక ర్యాంపులు నిర్వహించే



మహిళలు ఆ గ్రామానికి సంబంధించిన వారే ఉండాలని, బినామీలను ఎవరిని దరిచేరకుండా చూడాలని, ఇసుక సరఫరాకు సంబంధించిన ప్రతిదీ రిజిస్టర్లో నమోదు చేయాలని ఆయన మహిళలకు సూచించారు. మహిళలు ఇసుక ర్యాంపుల పూర్తి బాధ్యత తీసుకొని ఆర్థికంగా బలోపేతం కావాలని ఆయన అన్నారు. ఇసుక ర్యాంపులు సొంతంగా నిర్వహించుకునే గిరిజన మహిళలకు సాంకేతిక సహకారం, ఆర్థిక సహకారంతో పాటు మహిళలందరికీ తగిన శిక్షణ ఇవ్వడానికి ప్రత్యేక అధికారులను నియమించి వారి ద్వారా తగిన సలహాలు, సూచనలు అందించడం జరుగుతుందని అన్నారు. ఇసుక ర్యాంపుల నిర్వహణలో ఏమైనా సమస్యలు ఉంటే వెంటనే మా దృష్టికి తీసుకొని రావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పిసా స్పెషల్ ఆఫీసర్ అశోక్ కుమార్, తెలంగాణ ఖనిజ అభివృద్ధి సంస్థ ప్రాజెక్టు మేనేజర్ శంకర్ నాయక్, ఏడి మైన్స్ దినేష్ కుమార్ వివిధ గ్రామాల నుంచి వచ్చిన సొసైటీ మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## ఓ శ్రామిక జీవి..!నీకు వందనాలు

ఆలేరు,మే 22(క్రైమ్ మిర్రర్):

ప్రకృతి వైపరీత్యమై కాటేసినా...
రుధిరాన్ని చెమటధారలుగా మార్చి
అధైర్య పడని నడకలతో
బీడుబడిన భూముల్లో
పచ్చని పైరులను పండించిన ఓ కృషీవల
నీకు వందనాలు ఓ శ్రామిక జీవి..!
అర్ధరాత్రి అపరాత్రి అనక రోగమొచ్చినా నొప్పులొచ్చినా... చట్టమొచ్చినా పక్కమొచ్చినా...
పచ్చని పైరు గొంతెండిన ప్రతిసారి గొంతు తడుపుతూ కోత కోసే సమయానికి అనుకోని అతిధిలా వడగళ్ల. వాన వచ్చి చేతికి వచ్చిన పంటను మింగేసి నప్పుడు కన్నీళ్లను కను రెప్పల మాటున దాచుకొని నివ్వురు గప్పిన నిప్పులా ఉన్న నీకు వందనాలు
ఓ శ్రామిక జీవి..!
ఆరుగాలం కష్టించి
పంటను కంటికి రెప్పలా కాపాడుకొని
పంటనంతా విపణికి తరలిస్తే
అధికారుల నిర్లక్ష్యంతో
లారీల కొరత,గన్నీ సంచుల కొరత వల్ల ధాన్యం కాంట అటకెక్కి కూర్చొగా...
విశాదమంతా గుండెలో ఒంపుకుని
కన్నీళ్ళను కను రెప్పల మాటున దాచుకొని నివ్వురు గప్పిన నిప్పులా ఉన్న నీకు వందనాలు
ఓ శ్రామిక జీవి..!
పొలాల నడుమ
పురుగుబూషిల నడుమ
కాలం గడిపేస్తూ కష్టపడి తాను పస్తులు వుంటు ,మనకు అన్నం ముద్ద నోట్లోకి అందిస్తున్న
నీకు వందనాలు ఓ శ్రామిక జీవి..!
ప్రకృతి వైపరీత్యమై కాటేసినా
మట్టినే నమ్ముకుని...
తొలకరి జల్లుకై ఎదురుచూసే
ధైర్యానికి నీకు వందనాలు ఓ శ్రామిక జీవి..!
రైతే రాజుగా, రాజసంగా నిలవాలి
అలాంటి పరిస్థితులు మన కళ్ళముందే కదలాడాలి
అని కోరుకుంటూ... మంజుల పత్తిపాటి.
రచన: మంజుల పత్తిపాటి (కవయిత్రి).
మాజీ ఆలేరు వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్.
యాదాద్రి భువనగిరి జిల్లా,
తెలంగాణ రాష్ట్రం.
చరవాణి 9347042218.